

జాతీయ చెస్ పోటీలకు సాయిరెడ్డి ఎంపిక

ప్రజాశక్తి - కడప

జాతీయస్థాయి చెస్ పోటీలకు కడపకు చెందిన వినీల్ సాయి రెడ్డి ఎంపికయ్యాడు. ఈనెల 11, 12వ తేదీలలో వెస్ట్ గోదావరి జిల్లా ఏలూరు నగరంలో నిర్వహించిన ఎస్‌జిఎఫ్ అండర్ -19 ఏపీ స్టేట్ చెస్ టోర్నమెంట్‌లో ఆరు రౌండ్లకు గాను ఐదు పాయింట్లు సాధించి రాష్ట్రస్థాయి పోటీలలో మూడవ స్థానంలో నిలిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి, కోచ్ అనీస్ దర్బారి తెలిపారు. జాతీయస్థాయి చెస్ పోటీలకు వినీల్ సాయి రెడ్డి ఎంపిక కావడం పట్ల జిల్లా చెస్ అసోసియేషన్ అభినందనలు తెలియజేశారు.



సాయిరెడ్డిని అభినందిస్తున్న అసోసియేషన్ సభ్యులు

ఘనంగా బాలల దినోత్సవం



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రకాష్



వివిధ వేషధారణలో ఉన్న బాలలతో చైర్మెన్, వైఎస్ చైర్మన్, కార్పొరేటర్

ప్రజాశక్తి - కడప అర్బన్

కడప నగరం సాయిపేటలోని ఎస్‌విఆర్ హైస్కూల్‌లో విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మంగళవారం బహుమతులు అందజేశారు. గత సంవత్సరంలో ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు, ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు సిల్వర్ మెడల్, రూ.వెయ్యి నగదు బహుమతిగా అందజేశారు. బహుమతులను సుగావాసి, చిట్టెం ఫ్యామిలీ తరపున ప్రకాష్ చేతుల మీదుగా ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్‌విఆర్ హైస్కూల్ కరస్పాండెంట్ ఆవుల సుధాకర్, ప్రధానోపాధ్యాయులు కాటిబోయిన సురేష్, ఎఓ నిరంజన్‌రెడ్డి, గణిత ఉపాధ్యాయులు నాగేంద్ర, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. హెలెన్ కెల్లర్ బదిలీల ఉన్నత పాఠశాలలో జాతీయ బాలల దినో త్సవాన్ని పురస్కరించుకొని చాచా నెహ్రూ చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పి. దేవలత్ ఖాన్, ప్రిన్సిపల్ మసూదా బేగం పూల మాల వేసి నివాళు లర్పించాఉ.ప కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **అల్ షిఫా మానసిక దివ్యాంగ పునరావాస కేంద్రంలో** బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం వ్యవస్థాపకులు రఫీ, ప్రిన్సిపల్ విద్యార్థులు ఉపా ధ్యాయులు పాల్గొన్నారు. **సాయిబాబా స్కూల్‌లో..** బాలల దినోత్సవం సంద ర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎం.వి. రామచంద్ర రెడ్డి, కార్పొరేటర్ ఎం.వి. శ్రీదేవి, వైస్ చైర్మన్ సాయి సుధీర్ కుమార్ రెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. **కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..** భారతదేశపు మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ 134వ జన్మదినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ నగర అధ్యక్షులు వై. విష్ణు ప్రీతం రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తార్, మైనార్టీ విభాగపు రాష్ట్ర ఉపాధ్యక్షులు పఠాన్ మహమ్మద్ అలీఖాన్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్య క్షులు కొపూరి శ్రీనివాసులు, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్యామలమ్మ, యువజన కాంగ్రెస్ పార్టీ సమాచార హక్కు చట్టం రాష్ట్ర అధ్యక్షులు కొటాపాటి లక్ష్మయ్య, నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు, కదిరి ప్రసాద్ గౌడ్, సూర్యం, హరి పాల్గొన్నారు. **వికాస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో..** బాలల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్కూల్ కరస్పాండెంట్ వికాస్ హరికృష్ణ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వివిధ పోటీలలో బహుమతులు సాధించిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ హమీద్, ప్రిన్సిపల్ ఫాతిమా నస్రీన్, స్కూల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ స్వర్ణలత పాల్గొన్నారు **కాశినాయన :** చదువుకుంటున్న పిల్లలు అంటే జవహర్ లాల్‌నెహ్రూకు ఎంతో ఇష్టమని ఆకుల నారాయణపల్లె ఎంపిపి స్కూల్ ప్రధానో పాధ్యాయులు, ఎస్‌టియు జిల్లా కౌన్సిల్ సభ్యులు సుబ్రహ్మణ్యం తెలిపారు మంగళవారం ఎంపిపి పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా పిల్లలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సహోపాధ్యాయుడు రమణారెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు **చెన్నూరు:** గ్రంథాలయ నిర్వాహకులు కె . హరి కృష్ణ ఆధ్వ ర్యంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించారు. ఇందులో భాగంగా జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. **వల్లూరు:** స్థానిక శ్రీ యాదాల శేషగిరి మెమోరియల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ఏవో ఉత్తమ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **అట్లూరు :** శాఖా గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గ్రంథాలయ అధికారి ఎం సుధాకర్ అధ్యక్షతన ఉపాధ్యాయులు విద్యార్థులు అట్లూరులో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా పరిషత్ హై స్కూల్ అసిస్టెంట్ ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో 30 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు గౌరీ శంకర్, రమేష్ యాదవ్ వెంకట సుబ్బయ్య, వెంకటయ్య పాల్గొన్నారు. **పోరుమామిళ్ల :** స్థానిక గ్రంథాలయంలో నెహ్రూ జయంతి, గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమం, లైబ్రేరియన్ ఆఫ్రిది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. మొదట నెహ్రూ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ మార్కా రెడ్డి హాజరయ్యారు. ఈనెల 20 వరకు నిర్వహించే గ్రంథాలయ వారోత్సవాలలో పాల్గొన్న పిల్లలకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఆలమూరి వెంకట స్వామి, ఖదీర్, ప్రసాద్, కె. సిద్దయ్య పాల్గొన్నారు. **చింతకొమ్మదిన్నె :** స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి పి.ఇబ్రహీం ఆధ్వర్యంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు, బాలల దినోత్సవం సందర్భంగా ఎంఇఒ రమాదేవి, వైద్యులు రాఘవేంద్రరావు, ఇన్‌ఛార్జి హెచ్ఎం గంగాధర్ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. **వేంపల్లె** : నేటి బాలలే రేపటి భవిష్యత్తుకు వెలుగు దివ్వెలని ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి అన్నారు. స్థానిక ఉషాకిరణ్ పాఠశాలలో మంగళవారం పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని ఘనంగా నిర్వహించారు. పలువురు విద్యార్థుల దేశ నాయకుల వేషధారణలో అలరించారు. గ్రంథాలయాల ద్వారా జ్ఞానోదయం పొందవచ్చని గ్రంథాలయ అధికారి వనజాకుమారి కోరారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఆంజనేయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **దువ్వూరు :** శాఖా గ్రంథాలయంలో మంగళవారం వారోత్సవాలు ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి దువ్వూరు సర్పంచ్ చంద్రాయుడు పూలమాల వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో గ్రంథాల యాధికారి శ్రీనివాసరావు, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **చాపాడు :** చాపాడు శాఖ గ్రంథాలయంలో మంగ ళవారం గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి శివశంకర్‌రెడ్డి, సచివాలయ ఉద్యోగులు జానకి, ఉర్దూ హైస్కూల్ ఉపాధ్యాయులు అజీజ్ అహ్మద్, బిఇసి రవిశంకర్ రెడ్డి, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **మైదుకూరులో..** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా భారత మొదటి ప్రధాని నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. పలు పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** జవహర్ లాల్ నెహ్రూ జయంతిని మంగళవారం స్థానిక రాజీవ్ స్కూల్‌లో చైర్మన్ ఎవి రాజేష్, కరస్పాండెంట్ ఎం. సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎల్‌కెజి నుండి 10వ తరగతి విద్యార్థుల వరకు ఎఫ్ఏ-2లో మంచి ఫలితాలు సాధించిన వారికి బహుమతులు అందజేశారు. జ్ఞానాన్ని పెంపొందించడానికి గ్రంథాలయాలు చాలా ఉపయోగపడతాయని డిప్యూటీ ఇఒ జి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. స్థానిక పుట్టపర్తి నారాయణ ఆచార్యుల ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో జాతీయ గ్రంథా లయ వారోత్సవాల ప్రారంభోత్సవంలో ఆయనతోపాటు అనిబిసెంట్ మున్సిపల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుర్రప్ప, వైవిఎస్ పాఠశాల ప్రధానో పాధ్యాయులు కాశీపతి రెడ్డి, ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత గజ్జల వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీపీ స్కూల్ హెూమాస్‌పేట హెచ్ఎం రవీంద్రరావు ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. కార్యక్రమంలో ప్రముఖ రచయిత సాహిత్య వేత్త జింక సుబ్రహ్మణ్యం, స్కూల్ హెచ్ఎం రవీంద్రుడు, జన విజ్ఞాన వేదిక కన్వీనర్ అరవీటి చంద్రశేఖర రావు, ప్రథమ శ్రేణి గ్రంథాలయ అధికారి టి.తిరుపతమ్మ పాల్గొన్నారు. **సింహాద్రిపురం :** గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథా లయ స్థలదాత వీరారెడ్డి కుమారుడు మల్లికార్జున్‌రెడ్డి కోరారు. సింహాద్రిపురం గ్రంథాలయంలో వారోత్సవాల సందర్భంగా మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించి ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రంథాలయ శాఖ అధికారి శేఖర్, జడ్పీ హైస్కూల్ పీడీ రామకృష్ణారెడ్డి, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.



వికాస్ హైస్కూల్లో నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కరస్పాండెంట్, ఉపాధ్యాయులు



ఆల్‌షిఫా కేంద్రంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ప్రిన్సిపల్



హెలన్‌కెల్లర్ పాఠశాలలో చాచా చిత్రపటానికి పూలమాల వేస్తున్న కరస్పాండెంట్

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి-ఒంటిమిట్ట

రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సిద్ధవటం, ఒంటిమిట్ట స్టేషన్ పరిధుల్లోని పాత నేరస్తులు, రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్‌ను స్థానిక ఐసి కార్యాలయానికి పిలిపించి కడప డిఎస్‌పి షరీఫ్ శుక్రవారం కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ ఎవరూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని, ప్రవర్తన మార్చుకుని అందరూ మంచి జీవితాన్ని అలవరుచుకోవాలని సూచించారు. మంచిగా జీవిస్తే మీ కుటుంబానికి, సమాజానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. అలా కాదని ఎవరైనా అరాచకాలకు, నేరాలకు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారి పైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐ పురుషోత్తమ రాజు, ఎస్ఐ మధుసూదన్‌రావు, సిద్ధవటం ఎస్ఐ లక్ష్మినారాయణ, పోలీసులు పాల్గొన్నారు.



రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న కడప డిఎస్‌పి షరీఫ్

అవినీతి లేకుండా పథకాలు అందిస్తున్నాం

ప్రజాశక్తి-పోరుమామిళ్ల

రాష్ట్రంలోని పేదలకు పార్టీలతో, కులమతాలతో సంబంధం లేకుండా అవినీతి లేకుండా నేరుగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారు కాబట్టే ప్రజలందరూ మళ్లీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కావాలని కోరు కుంటున్నారని సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. రంగసముద్రం-1 సచివాలయం దగ్గర 'ఆంధ్ర రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆపోస్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, వైస్ ఎంపిపి సి. బాష, సచివాలయాల కన్వీనర్ కల్లూరు రమణారెడ్డి, జడ్‌పిటిసి ముత్యాల ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థను , వాలంటరీ వ్యవస్థను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసిలు కల్వకురి రమణ, మహబూబ్ పీరా, జల్లి చంద్రారాయుడు, వైసిపి యూత్ కన్వీనర్ చిత్తాగిరి ప్రణీత్ రెడ్డి, వైస్ సర్పంచి రుద్రవరం ప్రసాద్, కన్వీనర్ బాలుడు, చాపాటి నారాయణరెడ్డి, వాలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు. **వల్లూరు :** రాష్ట్రంలో కుల, మతాలకు అతీతంగా అర్హులైన ప్రజలందరికీ ఎన్నో పథకాలను మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారని మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని దుగాయపల్లిలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో భాగంగా వైసిపి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎంపిడిఒ ప్రసాద్, జడ్‌పిటిసి వెంకటసుబ్బయ్య, వైసిపి రాష్ట్ర యూత్ జనరల్ సెక్రటరీ ఇంది రెడ్డి శంకర్ రెడ్డి, మాజీ ఎంఎంపిపి శివకుమార్ రెడ్డి , చంద్ర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పూర్తి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - కడప

జిల్లాలో జరుగుతున్న అన్ని రకాల అభివృద్ధి పనులను వేగవంతం చేస్తూ రానున్న ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ బోర్డ్ రూమ్ హాలులో ఎన్నికల సన్నద్ధత, క్యాస్ట్ సర్వే, అడుదాం ఆంధ్రా క్రీడల నిర్వహణ, ఎపి వై నీడ్స్ జగన్, నాడు-నేడు అభివృద్ధి పనులు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల పరిశీలన, గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో ప్రోగ్రెస్, జగనన్నకు చెబుదాం ఇకెవైసి పెండింగ్ పై జెసి గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష, డిఆర్ఒ గంగాధర్ గౌడ్‌లతో కలిసి మండల అధికారులతో కలెక్టర్ విసి ద్వారా సమీక్ష చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లకు సంబంధించి ఇంజనీరింగ్ టీమ్‌ను ఎంపిక చేయాలన్నారు. తహశీల్దార్లందరూ పోలింగ్ స్టేషన్ల వద్ద సదుపాయాలను కల్పించాలన్నారు. డిఆర్ఒ ఆధ్వర్యంలో నోడల్ ఆఫీసర్ల బడ్జెట్ నిర్వహణ ఉంటుందన్నారు. తాత్కాలిక స్ట్రాంగ్ రూములను కూడా సిద్ధం చేసుకోవాలన్నారు. అన్ని రకాల ఫారమ్స్ వివరాలను బుధవారం నాటికి పూర్తి చేయాలన్నారు. జంక్ క్యారెక్టర్స్, అద్దె ఇంట్లో నివాసాలున్నవారు, వలసలో ఉన్నవారి వివరాలను మరోమారు పరిశీలించాలన్నారు. 16 నుంచి క్యాస్ట్ బేస్డ్ సర్వేని సక్రమంగా నిర్వహించాలన్నారు. 20 నుంచి 'అడుదాం ఆంధ్రా' రిజిస్ట్రేషన్ ప్రారంభించి, డిసెంబర్ 15 నుంచి పోటీలను నిర్వహించాలన్నారు. 'వై నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహణలో భాగంగా అభివృద్ధి సంకేమ పథకాల ద్వారా మండల వారీగా మొత్తం ఇప్పటివరకు ఏయే పథకాల ద్వారా ఎంత మంది లబ్ది పొందారన్న వివరాలను తెలుపుతూ ప్రదర్శించే బోర్డులను సచివాలయాల వారీగా ఎక్కడా పెండింగ్ లేకుండా ఏర్పాటు చేయాలన్నారు. పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా జగనన్న హౌసింగ్ లే అవుట్లలో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలను నిర్దేశిత గడువు లోపు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆయా డివిజన్ల నుంచి కడప, బద్వేలు, పులివెందుల, జమ్మలమడుగు ఆర్‌డిఒలు మధుసూధన్, వెంకట రమణ, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు పాల్గొనగా, స్థానిక బోర్డ్ మీటింగ్ హాలు నుంచి జడ్‌పి సిఇఒ సుధాకర్‌రెడ్డి, డిఎఒ ప్రభాకర్ రెడ్డి, సిపిఒ వెంకటరావు, డ్వామా పీడీ యధుభూషణ్ రెడ్డి, డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ ఆనంద్ నాయక్, హౌసింగ్ పీడీ కృష్ణయ్య, పిఆర్ఎఇ శ్రీనివాసులురెడ్డి, ఎస్ఎస్ఏ పివో ప్రభాకర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులైన నియోజకవర్గ, మండల ప్రత్యేకధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు, సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు.



విసి ద్వారా మండల స్థాయి అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్

చిత్రలేఖనంలో విజేతలకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి - కడప అర్బన్

కడప బాలోత్సవం నిర్వహించిన చిత్రలేఖనం పోటీలు మూడు విభాగాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, నలుగురికి స్పెషల్ బహుమతులు ప్రదానం చేశారు. ఎస్‌వి ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం బాలోత్సవం కమిటీ నాయకులు బి.లక్ష్మీరాజ, బి.రాజశేఖర్ రాహుల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఎస్ఎ ప్రాజెక్టు ఆఫీసర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ వీర సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయటానికి ఇలాంటి చిత్రలేఖనం పోటీలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయటానికి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అనంతరం సబ్ జూనియర్స్‌లో మొదటి బహుమతి టి. అన్విత వర్షిని, రెండవ బహుమతి ఎస్. సోఫియా, మూడో బహుమతి బి. సింధుజ రెడ్డి, జూనియర్స్ విభాగం నుంచి మొదటి బహుమతి ఎల్ వైష్ణవి, రెండో బహుమతి ఎం. భరద్వాజ, మూడో బహు మతి శ్రీకర్ సీనియర్స్ విభాగం నుంచి డి. సాయి యశస్విని, రెండో బహుమతి ఎన్.వి. శివ జ్యోతి, మూడో ప్రైజు ఎం. స్రవంతి, నలుగురికి స్పెషల్ ప్రైసులు 45 మందికి కన్సోలేషన్ బహుమతులు ప్రదానం చేశారు. చిత్రలేఖనం పోటీలు జయప్రదం కావడానికి సహకరించిన పాఠశాల యజమానులకు, విద్యార్థులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. డిసెంబర్ లో ఒకటి నుంచి 10వ తరగతి చదివే ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రెండు రోజులు 10 విభాగాలలో కడప బాలోత్సవం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కడప బాలోత్సవం కన్వీనింగ్ కమిటీ సభ్యులు జి. గోపాల్, కె. నాగముణి రెడ్డి, బాల ఎల్లారెడ్డి, డాక్టర్ ఓబుల్ రెడ్డి, ఎస్. సునీత, ఆర్. ఉషా తులసి, ఏ. వెంకటేశ్వర్లు, ప్రసన్న, లక్ష్మి, పి.మహేష్ బాబు, బాల బయన్న, వెంకటేశ్వర్లు, శివ రాము, ఖరీం పాల్గొన్నారు.



బహుమతి పొందిన విజేతలతో ఎస్ఎస్ఎ పిఒ, జెవివి, యుటిఎఫ్ నాయకులు

వైవీయూ పరిధిలో ఆనర్స్ కోర్సు : విసి

కడప అర్బన్ : యోగి వేమన విశ్వవిద్యాలయం క్యాంపస్‌తో పాటు అనుబంధ కళాశాలలో నాలుగేళ్ల ఆనర్స్ కోర్సును నాలుగో సంవత్సరం లో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు విసి ఆచార్య చింతా సుధాకర్ వెల్లడించారు. మంగళవారం ఆయన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య, ప్రిన్సిపల్ ఎస్.రఘునాథరెడ్డితో కలిసి జాతీయ విద్యా విధానం -2020 అమలులో భాగంగా నాలుగేళ్ల డిగ్రీని అందుబాటులోకి తెస్తూ ఆ వివరాలను వెల్లడించారు. డిగ్రీ పూర్తయిన, ఏపీ పీజీ సెట్ రాసి సీటు పొందని, ఇన్‌స్టంట్‌లో ఉత్తీర్ణులైన వారు వైవీయూతోపాటు పాటు జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన 20 డిగ్రీ కళాశాలలో ఆనర్స్ కోర్సు నాలుగో ఏడాదిలో చేరేందుకు అద్భుత అవకాశం అన్నారు. . గ్రామీణ విద్యార్థులకు విశ్వవిద్యాలయ విద్యను అందించడమే లక్ష్యంగా వైవీయూలో 19 కోర్సులలో ప్రవేశాలు ఈ విద్యా సంవత్సరం కల్పిస్తు న్నామ న్నారు. నాలుగేళ్ల ఆనర్ నాలుగో ఏడాదిలో చేరడం ద్వారా తర్వాత పీజీ రెండో సంవత్సరంలో నేరుగా ప్రవేశం పొందవచ్చన్నారు. ఎలాంటి పరీక్ష లేకుండా విశ్వ విద్యాలయంలో చదివే అద్భుత అవకాశం ఈ కోర్సుల ద్వారా లభిస్తోందన్నారు. దరఖాస్తులను www.yvu.edu.inలో డౌన్‌లోడ్ చేసుకుని పూర్తిచేసి అన్ని రకాల అర్హత పత్రాలను జతపరిచి ఈనెల 25 లోపు విశ్వవిద్యాలయంలోని ప్రవేశాల సంచాలకుల కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

సర్పంచ్‌ల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

పోరుమామిళ్ల : మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ ఆధ్వర్యంలో పట్టణంలో బద్వేల్ నియోజకవర్గ సర్పంచ్‌ల సంఘం ఏర్పాటు చేశారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శితో సహా సభ్యులందరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ ఉపాధ్యక్షులు, కడప జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కొత్తపు మునిరెడ్డి పరిశీలకుడిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మునిరెడ్డి మాట్లాడుతూ పంచాయితీ రాజ్ వ్యవస్థ బలోపేతం లక్ష్యంగా ముందుకెళ్తున్నామని చెప్పారు. అధ్యక్షులుగా పసుపులేటి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా కేతినేని చిన్న శింగరయ్య, ఉపాధ్యక్షులుగా షేక్ మహబూబ్ బాషా, చాందుబాయ్ గారి ఇమామ్ హుస్సేన్, కార్యదర్శులుగా మాగి పోగు సత్యారాజు, బేడిశెట్టి వెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో దమ్మనపల్లి సురేంద్ర, మహమ్మద్ షరీఫ్, పాండు, దర్వేష్ మొహిద్దీన్, పిన్నం ప్రసాద్, హాఫీజ్, సర్పంచులు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

సదస్సు కరపత్రాలు ఆవిష్కరణ

కడప అర్బన్ : కడప తహశీల్దార్ చేసిన ఆకృత్యాలపై ఈనెల 26న నగరంలోని వైఎస్ఆర్ మెమోరియల్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించే సదస్సుపై ముద్రించిన కరపత్రాలను జిల్లా భూ పరిరక్షణ సమితి కన్వీనర్ బి. నారాయణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తార్, సిపిఐ నగర కార్యదర్శి వెంకట శివ, బిఎస్‌పి జిల్లా ఇన్‌ఛార్జి సగిలి గుర్రప్ప, హేతువాదసంఘం జిల్లా కార్యదర్శి సిఆర్‌వి ప్రసాద్ రావు, డబ్ల్యూ రాము, సిపిఐ నాయకులు ఓబయ్య, మల్లికార్జున, లోక్‌సత్తా నాయకులు దేవర కృష్ణ, సిపిఎం నాయకులు పాపిరెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ అంజి ఆవిష్కరించారు. మంగళవారం సిఐటియు కార్యాలయంలో ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.

నేడు పెద్ద స్క్రీన్‌పై క్రికెట్ మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారం

ప్రజాశక్తి - కడప

భారత్ న్యూజిలాండ్ జట్ల మధ్య ఈనెల 15న నిర్వహించే ప్రపంచ కప్ సెమీ ఫైనల్ మ్యాచ్‌ను భారత క్రికెట్ జట్టు అభిమానులు, క్రికెట్ ప్రేమికులు తిలకించే విధంగా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఎసిఎ) ఆధ్వర్యంలో మూడు నగరాల్లో పెద్ద స్క్రీన్‌లను(ఫ్యాన్ పార్కులు) ఏర్పాటు చేస్తోంది. ఇందులో భాగంగా కడప ఆర్ట్స్ కళాశాల మైదానంలో సెమీఫైనల్ మ్యాచ్‌ను తిలకించే అభిమానుల కోసం పెద్ద స్క్రీన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు భరత్ రెడ్డి, కార్యదర్శి ఏ.రెడ్డి ప్రసాద్, డిసిఒ ఎస్.కాజా మైనుద్దీన్ తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 1:30 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు మ్యాచ్‌ను క్రికెట్ అభిమానులందరూ ఉచితంగా వీక్షించవచ్చునని వారు తెలిపారు. అందుకు తగ్గట్టు ఏర్పాట్లు అన్ని పూర్తి చేస్తున్నట్లు చెప్పారు.



కడప ఆర్ట్స్ కళాశాలలో పెద్ద స్క్రీన్‌ను ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులు

డిజిటల్ గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

కడప అర్బన్ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో డిజిటల్ గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని గ్రంథాలయ చైర్ పర్సన్ ఉషారాణి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. గ్రంథాలయ పితామహులు గాడి చర్ల హరి సర్వోత్తమరావు, చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో గ్రంథాల ఏర్పాటుకు స్థల సేకరణ, నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పులివెందులకు వచ్చిన సందర్భంలో గ్రంథాలయాలు అవసరమైన స్థలం సేకరించాలని కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు. గోపవరం, రామాపురంలో భవనాలు ఏర్పాటు చేయనున్నామని చెప్పారు విద్యార్థులను గ్రంథాలయాల వైపు మళ్ళించేందుకు లైబ్రరీ అవర్ ఏర్పాటు చేయాలని డిఇఒ కోరామని చెప్పారు. ఈనెల 19న వారోత్సవాల ముగింపు సభ కలెక్టరేట్ లోని స్పందనహాలులో నిర్వహిస్తామని పేర్కొన్నారు.

విద్యార్థినులు కష్టపడి చదవాలి

వల్లూరు : విద్యార్థినులు కష్టపడి చదివినప్పుడే మంచి భవిష్యత్తు ఉంటుందని ఎస్ఐ పెద్ద ఓబన్న తెలిపారు. మంగళవారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శ్రీ వెంకటలక్ష్మి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థినులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థినులు సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకుంటే విజయం వర్తిస్తుందన్నారు. సమయం వృథా చేయకుండా చదువుపై దృష్టి సాధించాలన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యనబసిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. కార్యక్రమంలో ఎఎస్ఐ మోహన్‌రావ్, కానిస్టేబుల్ నాగరాజు , వెంకటలక్ష్మి ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కూన ఈశ్వర్ రెడ్డి, ట్రస్ట్ సలహాదారులు పోలు ఓబుల్ రెడ్డి , కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఉపాధ్యానీయులు విద్యార్థులు పాల్గొన్నారు.

తిరుణాల ఏర్పాట్లు పరిశీలన

కలసపాడు : సగిలేరు ఒడ్డున ఉన్న పరిశుద్ధ పేతురు మరియు పరిశుద్ధ పౌలు చర్చి 136 వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం సాయంత్రం సిఐ చిరంజీవి, ఎస్ఐ నాగమురళీ తన సిబ్బందితలో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. వాహనాల పార్కింగ్, తాగునీరు, బారికేడ్లు, తెలుగుగంగ కాలువ వద్ద బారిడేట్లు, అంగళ్లు వంటి ఏర్పాట్లపై నిర్వాహకులతో చర్చించారు. కార్యక్రమంలో పాస్టరేట్ చైర్మన్ రెవరెండ్ ఆశిష్ గాబ్రియెల్ బాబు, కమిటీ సభ్యులు బేబీ సరోజ,రవి క్రిస్తుదారి, సాల్మన్, డేవిడ్ ,ప్రసన్న, రవి సుధాకర్, ప్రవీణ్ (చిన్ను) ,అరుణ్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

పోరుమామిళ్ల : స్థానిక ప్రభుత్వాస్పత్రిలో పి.సందీప్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రోగులకు శుక్రవారం బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లెక్చరర్ ప్రభాకర్ మాట్లాడుతూ సందీప్‌రెడ్డి గ్రామస్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు ఎదిగి భారత్ దేశం తరపున కెప్టెన్‌గా వరల్డ్ కప్‌లోనూ, ఏషియన్ కప్పులోనూ నాయకత్వం వహించి అనేక దేశాలపై విజయం సాధించారని చెప్పారు. చిన్ననాటి నుంచి ఆటల పోటీల్లో మక్కువతో అండర్ - 16 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మొదటిసారిగా కర్నూలు జిల్లాకు నాయకత్వం వహించి రాష్ట్రస్థాయిలో కప్పు సాధించారన్నారు. ప్రస్తుతం అమెరికాలో అమెరికన్ ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొంటారన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కడప అర్బన్ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథ కాలు అందించడమే లక్ష్యంగా పాలన సాగుతూ ఉందని 2వ డివిజన్ కార్పొరేటర్ సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం 2వ డివిజన్ దేవుని కడప సచివాలయంలో ఏపీకి జగన్ ఏ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైసిపి అన్నారు. కార్యక్రమంలో ఈస్ట్ జోన్ క్లస్టర్ అధ్యక్షులు తోట కృష్ణ, కన్వీనర్లు రామకృష్ణ, రమణారెడ్డి, కార్పొరేటర్లు నాగేంద్ర, మల్లికార్జున, నాయకులు రాజగోపాల్ రెడ్డి, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ సుబ్బారెడ్డి

విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని తహశీల్దార్ మాధవకృష్ణారెడ్డి, పట్టణ సిఐ జి.రాజు సూచించారు. మండలంలోని ఎస్‌సి, ఎస్‌టి, బిసి హాస్టల్ వార్డెన్లకు మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు తగు సూచనలిచ్చారు. పిల్లలకు పౌష్టికాహారంతోపాటు వారి ఆరోగ్యం, ఇతర పనులు సమకూర్చడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. గతంలో జిల్లాలో విద్యార్థుల పట్ల జరిగిన పలు సంఘటనలను గుర్తు చేశారు. అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సూచించారు.

ఆరోగ్యశ్రీ పథకం అనారోగ్యం పాలైంది : పిసిసి

ప్రజాశక్తి - వేంపల్లె

జగన్‌రెడ్డి పాలనలో ఆరోగ్యశ్రీ పథకం అనారోగ్యశ్రీగా మారిందని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్‌స్థాయి మెరుగైన వైద్యం ఉచితంగా అందించాలనే లక్ష్యంతో 2007లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశ పెట్టిందని తెలిపారు. వైసిపి పాలనలో నిధుల కొరతతో ఆరోగ్య శ్రీ పథకాన్ని నిర్వీర్యం చేశారని విమర్శించారు. రూ.100 కోట్ల పెండింగ్ బిల్లులు నవంబర్ 27లోగా చెల్లించాలన్నారు. ప్యాకేజీ ధరలు హేతుబద్ధీకరణ చేయడంతోపాటు ప్రయివేటు ఆసుపత్రుల అసోసియేషన్ ప్రభుత్వానికి లేఖ రాసిందని తెలిపారు. వెంటనే ప్రయివేటు ఆసుపత్రుల అసోసియేషన్ డిమాండ్లను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసినట్లు చెప్పారు. వెంటనే ఆరోగ్యశ్రీ పెండింగ్ బిల్లులు రూ.1000 కోట్లు విడుదల చేయాలని కోరారు. ప్యాకేజీ ధరలు హేతుబద్ధంగా పెంచాలని తులసిరెడ్డి జగన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రతి ఒక్కరూ సేవా గుణం కలిగి ఉండాలి

ప్రజాశక్తి - వేంపల్లె

అనాథ వృద్ధులను ఆదుకొనేందుకు ప్రతి ఒక్కరూ సేవా గుణం కలిగి ఉండాలని మాజీ సర్పంచ్ రామలింగయ్య కోరారు. మంగళవారం వేంపల్లె మాజీ సర్పంచ్ రాయవరం రామలింగయ్య మనవడు సాయి గణేష్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక రాజీవ్‌నగర్ కాలనీలోని మదర్ థెరిస్సా అనాథ వృద్ధాశ్రమంలో మూడు పూటల అన్నదానం చేశారు. వృద్ధుల మధ్య కేక్ కట్ చేశారు. దుస్తులు పంపిణీ చేశారు. కుటుంబ సభ్యులు శరత్ బాబు, లక్ష్మీ గంగాధర్, ఆర్యవైశ్య యువజన సంఘం జాయింట్ సెక్రటరీ కామి శెట్టి సురేష్ బాబు, దొంత సతీష్, ఆశ్రమ నిర్వాహకుడు వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

మేధస్సును వెలికి తీసేందుకే ప్రతిభా పరీక్షలు

ప్రజాశక్తి - ఖాజీపేట


నగదు, ప్రశంసాపత్రాలు అందుకుంటున్న విద్యార్థులు

విద్యార్థుల్లో దాగి ఉన్న మేధస్సును వెలికి తీసేందుకు ప్రతిభ పోటీ పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని విశ్వనాథరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ప్రతినిధులు వేణు గోపాల్‌రెడ్డి, మల్లారెడ్డి పేర్కొన్నారు. కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవం సందర్భంగా విద్యా ర్థులకు టాలెంట్ టెస్ట్ పరీక్ష నిర్వహించి, విజేతలకు నగదు, ప్రశంసాపత్రాలు అందజేశారు. సమావేశంలో గ్రామీణ ప్రాంత విద్యార్థుల ప్రతిభను గుర్తించడం కోసమే టాలెంట్ టెస్ట్ నిర్వహించామని కార్యనిర్వాహక సభ్యులు వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. సమావేశంలో డాక్టర్ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ చదువు ద్వారా పేదరికాన్ని నిర్మూలించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, సమన్వయకర్త సివి ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు రాజు పాల్గొన్నారు

విద్యార్థులకు నగదు బహుమతి

ప్రజాశక్తి - పెద్దముడియం

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి సమక్షంలో ఏర్పాటు చేసిన క్రీడా కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు విశ్రాంత ఉపాధ్యాయుడు పి.సోమశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా నగదు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

ప్రజాశక్తి - ఖాజీపేట

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, రానున్న ఎన్నికల్లో కూడా ప్రజలందరూ వైసిపికే పట్టం కట్టాలని ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి కోరారు. మంగళవారం మండల పరిధిలోని కూనవారిపల్లె గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ముఖ్యమంత్రి ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు ఎమ్మెల్యే వివరించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు.కార్యక్రమంలో ఏపీఐఐసీ రాష్ట్ర డైరెక్టర్ డి గంగాధర్‌రెడ్డి, జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు అచ్చుకట్ల కరీముల్లా, ఎంపీపీ అబూబకర్ సిద్దిక్, అగ్రహారం సహకార సంఘం అధ్యక్షులు రాఘవరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి, ఎంపీటీసీ రామయ్య, సర్పంచ్ భూమన సుబ్బారెడ్డి, నాయకులు బోరు గంగాధర్‌రెడ్డి పాల్గొన్నారు.

గతం కంటే మెరుగైన పాలన

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని అన్నవరం గ్రామంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని సచివాలయంలో నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఎంపిపి టి.లక్షుమయ్య, మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, గృహసారథుల మండల కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వం కంటే మెరుగైన పాలన అందుతోందన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి పది ప్రశ్నల నియమావళిని చదివి సమాధానాలను నమోదు చేయాలన్నారు. సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు సమన్వయంతో జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. అనంతరం గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు, ఈఓపీఆర్డీ రాధాకృష్ణ వేణి, సచివాలయ సిబ్బంది, సచివాలయ కన్వీనర్‌లు, సర్పంచ్‌లు పీరయ్య, మునీంద్ర, ఎంపీటిసి సీమోన్, నాయకులు నాగేశ్వర్ రెడ్డి, రామసుబ్బారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

వరుస దొంగతనాలు.. హడలిపోతున్న ప్రజలు

ప్రజాశక్తి - పెద్దముడియం

పెద్దపసుపుల గ్రామంలో వరుస దొంగతనాలతో స్థానిక ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. రెండుమూడు నెలలుగా దొంగతనాలకు పాల్పడుతూ కొంతమంది వ్యక్తులు యథేచ్ఛగా దొంగతనాలు చేస్తున్నా అధికారులు పట్టించుకోలేదని పెద్దపసుపుల గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సెప్టెంబర్ లో స్థానిక గుమ్మటం స్వామి గుడిలో హుండీ పగలగొట్టి అందులోని మొత్తాన్ని దొంగతనం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోలేదన్నారు. అక్టోబర్ నెలలో కూడా ఓ వ్యక్తికి చెందిన బర్రెలను కొందరు అక్రమంగా తరలించి విక్రయించగా ఆ ఘటన మరువక ముందే మరోసారి మంగళవారం స్థానిక గురుదేవి అనే మహిళ ఇంట్లో దొంగతనం జరిగిన ఘటన వెలుగు చూసింది. తన పొలానికి విత్తన నిమిత్తం సమకూర్చుకున్న ఆరు సెనగ మూటలను ఎవరో దొంగలించారని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఆ ప్రదేశాన్ని పరిశీలించిన ఎస్ఐ రామకృష్ణ కొంతమంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. ఒంటరి మహిళ అయిన బాధితురాలు గురుదేవికి న్యాయం చేస్తామని ఎస్ఐ తెలిపారు.

రైతులకు విరివిగా రుణాలు

సింహాద్రిపురం : రైతులకు ప్రాథమిక సహకార పరపతి సంఘాల (పిఎసిఎస్) నుంచి విరివిగా రుణాలు ఇస్తున్నామని అంకాలమ్మ గూడూరు సింగల్ విండో సొసైటీ సిఇఒ సలాం పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన సింహాద్రిపురంలోని సొసైటీ కార్యాలయంలో సహకార వారోత్సవాలు సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంకాలమ్మ గూడూరు ప్రాథమిక సహకార పరపతి సంఘం నుంచి రైతులకు కావలసిన స్వల్ప కాలిక, దీర్ఘకాలిక రుణాలను మంజూరు చేశామన్నారు. రైతుల అభ్యున్నతికి తమ సొసైటీ అహర్నిశలు పాటుపడుతుందన్నారు. కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది నాగేంద్ర, రాజశేఖర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎంపీ


పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

ప్రజాశక్తి - చక్రాయపేట

రాష్ట్ర ప్రజల సంక్షేమం, వారి ఆర్థిక పరిస్థితులు మెరుగు పరిచేందుకు అనేక పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సిఎం జగన్‌కే దక్కిందని కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలో రూ.3.75 కోట్లతో నిర్మించిన భవనాలను మంగళవారం ఎంపీ, మండల ఇన్‌ఛార్జి వైఎస్ కొండారెడ్డి ప్రారంభించారు. పాడా నిధులతో మండల కేంద్రంలో చక్రాయపేట సచివాలయం, మోడల్ పోలీస్‌స్టేషన్, నెరుసుపల్లె సచివాలయం ప్రారంభించారు. చక్కటి భవనాలను నిర్మించి ప్రజలకు సుపరిపాలన అందించేందుకు ఈ భవనాలను పూర్తి చేశామన్నారు. చక్రాయపేట పోలీస్‌స్టేషన్ రూ.1.75 కోట్లతో కాంట్రాక్టర్ సిపి హేమ సుందర్‌రెడ్డి, చక్రాయిపేట సచివాలయం రూ.70 లక్షలతో రామా నుజన్‌రెడ్డి, కోటి రూపాయలతో నెరుసుపల్లె సచివాలయం వెంకట సుబ్బయ్య నిర్మించారు. కార్యక్రమంలో డిఎస్‌పి కేఎస్ వినోద్‌కుమార్, ఆర్కేవ్యాలీ సిఐ గోవిందరెడ్డి, ఎస్ఐ వినోద్‌కుమార్, డిఇ మురళీకృష్ణ, జెడ్పిటిసి శివప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ మాధవి బాలకృష్ణ, ఎంపీటీసీలు లీలావతి, మోహన్‌రెడ్డి, సర్పంచులు హర్షద్, ఆయుబ్ బాషా, కో ఆప్షన్ గౌస్ లాజం, ఎంపిడిఒ శివారెడ్డి, తహశీల్దార్ రాజసింహ నరేంద్ర, మాజీ ఎంపీపీ రుక్మాంగదరెడ్డి, సురభి వైద్య సిబ్బంది, అధికారులు, వైసిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎంపీ అవినాష్‌రెడ్డికి ఘన సన్మానం


ఎంపీని సన్మానిస్తున్న గంగాధర్

వేంపల్లె : కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని బిసి కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్ యాదవ్ ఘనంగా సత్కరించారు. తాళ్లపల్లికి చెందిన వైసిపి నాయకుడు గంగాధర్ యాదవ్‌కు బిసి కార్పొ రేషన్ డైరెక్టర్ పదవి వచ్చిన సం దర్భంగా మంగళవారం చక్రాయపేట మండ లంలోని నర్సుపల్లెలో ఎంపీని మర్యాద పూర్వకంగా గంగాధర్ యాదవ్ కలిసి సన్మానించారు. పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీ గంగాధర్‌ను కోరారు. జగనన్న మళ్లీ సిఎం అయ్యేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎంపీ సూచించారు. అనంతరం గంగాధర్ యాదవ్ మాట్లాడుతూ డైరెక్టర్ పదవికి వన్నె తేవడంతోపాటు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు


రౌడీషీటర్లకు సూచనలిస్తున్న డిఎస్‌పి వినోద్‌కుమార్

ప్రజాశక్తి - వేంపల్లె

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని పులివెందుల డిఎస్పీ వినోద్ కుమార్ హెచ్చరించారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో మంగళవారం మండలంలోని వివిధ కేసుల్లో ఉంటూ రౌడీ షీటర్లు, ట్రబుల్స్ మాంగర్స్‌గా పేర్లు నమోదైన వ్యక్తులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ రౌడీ షీటర్లు, ట్రబుల్స్ మంగర్స్ ఘర్షణలకు దూరంగా ఉండాలని సూచించారు. మంచి ప్రవర్తనతో మెలగాలని కోరారు. గ్రామాల్లో ఎలాంటి గొడవలకు వెళ్లకుండా ఉండాలన్నారు. ఆయా రాజకీయ పార్టీలు, రాజకీయ నాయకుల అండదండలతో మళ్లీ తప్పులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉంటూ ప్రశాంత వాతావరణంలో కుటుంబసభ్యులతో కలిసి జీవనం సాగించాలని కోరారు. కక్షలు, గొడవలను ప్రేరేపితం చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐ చాంద్ బాషా, ఎస్ఐ తిరుపాల్ నాయక్ పాల్గొన్నారు. **ముద్దనూరు :** స్థానిక అప్ గ్రేడ్ పోలీస్‌స్టేషన్లో మంగళవారం అడిషనల్ ఎస్‌పి తుషార్ డూడి రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. అడ్మిన్ అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ అల్లర్లకు పాల్పడి గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సిఐ నరేష్‌బాబు, ఎస్ఐ చంద్రమోహన్, సిబ్బంది పాల్గొన్నారు. **పులివెందుల రూరల్ :** రౌడీషీటర్లు తమ ప్రవర్తను మార్చుకుని సత్ప్రవర్తనతో మెలగకపోతే పీడీ యాక్టు నమోదు చేస్తామని అర్బన్ సీఐ రాజు హెచ్చరించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో అర్బన్ సీఐ రాజు రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎఎస్ఐ రామచంద్ర, పోలీసులు పాల్గొన్నారు. **కొండాపురం :** జిల్లాలో శాంతి భద్రతలు నెలకొల్పోవడంలో భాగంగా ఎస్పీ ఆదేశాల మేరకు కొండాపురం సర్కిల్ పరిధిలోని కొండాపురం, తాళ్ల పొద్దుటూరు, కలవల్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో ట్రబుల్ మాంగర్స్, బ్యాడ్ క్యారెక్టర్స్ ఉన్న వ్యక్తులను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. రాబోయే ఎన్నికల దృష్ట్యా శాంతిభద్రతలు నెలకొల్పాలని, అసాంఘిక కార్యకలాపాలు చేపట్ట రాదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఆర్ డిఎస్‌పి రమణయ్య, కమాండ్ కంట్రోల్ సిఐ వెంకటేశ్వర్లు, స్థానిక సిఐ వి.వేణుగోపాల్, కలమల్ల ఎస్ఐ సంజీవరెడ్డి, కొండాపురం ఎస్ఐ యోగేంద్ర, తాళ్ళప్రొద్దుటూరు ఎస్ఐ మోహన్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

రాష్ట్రాభివృద్ధికి మళ్లీ జగన్ ముఖ్యమంత్రి కావాలని మున్సిపల్ ఇన్‌ఛార్జి వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ చిన్నప్ప, రాష్ట్ర సివిల్ సప్లయ్ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నర్సారెడ్డి పెట్రోల్ బంకు వెనకాల ఉన్న వెలమారిపల్లె సచివాలయం వద్ద జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని జెసిఎస్ ఇన్‌ఛార్జిలు పార్నపల్లె కిషోర్, చంద్రమౌళి, 13, 14 కౌన్సిలర్లు రంగనాయకులు, విజయ్‌కుమార్ నాయుడు, నాయకులు రమేష్ నాయుడు, శేఖర్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా వైయస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జగన్ ఎందుకు కావాలి అన్న కార్యక్రమంపై ప్రభుత్వ సంక్షేమ పథకాలు కలిగిన పట్టిక బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కోడి రమణ, కో-ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, నాయకులు డేనియల్, పద్మనాభరెడ్డి, వీరారెడ్డి, రసూల్, సుంకర రవి, శ్రీరాములు, సంపత్, సిద్దయ్య, రాజేష్ నాయుడు, సోపాల వీర, సచివాలయ సిబ్బంది, గృహ సారధులు పాల్గొన్నారు. **కిట్లు పంపిణీ :** బాకరాపురం సచివాలయం పరిధిలో జరగబోయే ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమానికి సంబంధించి సచివాలయ కన్వీనర్‌లకు, గృహ సారధులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వైయస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వి.వరప్రసాద్, గంగాధర్‌రెడ్డి, పార్నపల్లి కిషోం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన కిట్లను పంపిణీ చేశారు.

వైసిపి ప్రభుత్వం పేదల పక్షపాతి

ఎర్రగుంట్ల : వైసిపి ప్రభుత్వం పేదల పక్షపాతి అని జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కలమల్ల-2 సచివాలయం పరిధిలో మంగళవారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. జడ్పీటీసీ బాలయ్య మాట్లాడుతూ గతంలో ఎన్నడూలేని విధంగా సంక్షేమ పథకాలు ప్రజలకు అందించామన్నారు. ప్రభుత్వం పేదలకు అందిస్తున్న పథకాలను బాగా ప్రచారం చేయాలన్నారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రంతుల్లయ్య, అధికారులు, నాయకులు నారపురెడ్డి, కృష్ణారెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిచోటా సానుకూల స్పందన

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు


ఇంటింటి ప్రచారంలో ఆయిల్ మిల్ ఖాజా

వైఎపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో ప్రతిచోటా సానుకూల స్పందన వస్తోందని మున్సిపల్ వైస్ చైర్మన్ ఆయిల్‌మిల్ ఖాజా అన్నారు. 12వ వార్డు లోని 13వ సచివాలయ పరిధిలో మంగళవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నాలుగున్నరేళ్లలో జగనన్న ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు వివరించే కార్యక్రమం అన్నారు. మన జగనన్ననే మళ్లీ సిఎం చేసుకోవాలని చెప్పే కార్యక్రమమే వైఎపి నిడ్స్ జగన్ అన్నారు. ఇంటింటి ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు, గృహసారధులు, వాలంటీర్లు, కన్వీనర్లు పాల్గొన్నారు.

ఆరోపణలను అంగీకరించిన ప్రవీణ్ : 'రాచమల్లు'

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

గత నెల 28న బెనర్జీ హత్యాయత్నం కేసులో ఇప్పటి వరకు తాము టిడిపి ఇన్‌చార్జి ప్రవీణ్‌పై చేసిన ఆరోపణలను స్వయంగా ఆయన పాత్రికేయుల సమావేశంలో అంగీకరించారని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హత్యాయత్నం ఘటన అనంతరం ఒక నిమిషానికి ఈ కేసులోని నిందితులు తనతో మాట్లాడారని అంగీకరించారని, కుట్ర జరిగిందనే పోలీసులు ప్రవీణ్‌ను కుట్రదారుని కింద కేసు నమోదు చేశారని గుర్తు చేశారు. ఘటన తర్వాత ప్రవీణ్ తండ్రి న్యాయవాదులతో మాట్లాడాడని ప్రవీణ్ అంగీకరించారన్నారు. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తన నోటిదూలను తగ్గించుకుంటే ఉభయులకూ మంచిదన్నారు. తనకు రాజకీయంగా వరదరాజులరెడ్డి సమఉజ్జీ అని ప్రవీణ్ అల్పుడని అన్నారు. సమావేశంలో బెనర్జీ తల్లితోపాటు కౌన్సిలర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

మా కుమారుడి ఆచూకీ తెలపాలని వినతి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్


శీను (ఫైల్‌ఫోటో)

పట్టణంలోని సరస్వతి విద్యా మందిరం వెనుక భాగంలో నివాసం ఉంటున్న తమ్మిశెట్టి వెంకట రాములు, పార్వతమ్మ కుమారుడు తమ్మిశెట్టి శ్రీనివాసులు (శీను) కనబడలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం పార్వతమ్మ విలేకరులతో మాట్లాడుతూ తమ కొడుకు శ్రీనివాసులు కొంతకాలం నుంచి మతి స్థిమితం సరిగాలేక.. మూడు వారాల నుంచి కనిపించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ మేరకు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. ఎవరైనా అతడ్ని గుర్తిస్తే వెంటనే తమ సెల్ నెంబర్ 93904 37013కు సమాచారమివ్వాలని కోరారు.

శబరిమలైకు ప్రత్యేక ఆర్‌టిసి బస్సులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు

జమ్మలమడుగు పరిసర గ్రామాల నుంచి శబరిమలై వెళ్లే అయ్యప్ప స్వామి భక్తులకు అద్దె ప్రాతిపదికన వారు కోరిన రూట్లలో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు జమ్మలమడుగు ఆర్టీసీ డిపో మేనేజర్ పి.వి.ప్రవీణ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బస్సులో ఆడియో, వీడియో, సెల్‌ఫోన్ ఛార్జింగ్ సౌకర్యం ఉంటుందన్నారు. భక్తులు ఇచ్చిన రూట్ ప్రకారం పుణ్యక్షేత్రాల సందర్శనం ఉంటుందన్నారు. గురుస్వామి, వంట మాస్టరు, అటెండెంట్‌తో సహా మొత్తం ఏడు మందికి ఉచిత ప్రయాణం అని తెలిపారు. అపార అనుభవం కలిగిన ఇద్దరు డ్రైవర్లు ఉంటారని అన్నారు. వివరాలకు డిపో మేనేజర్ 99592 25778, సహాయ మేనేజర్ (టి)94930 72903, సీఐ జనరల్ 94930 35926లను సంప్రదించాలని డిఎం సూచించారు.

బిజెపి ఓటమికి పనిచేయాలని పిలుపు

ఎర్రగుంట్ల : బిజెపి ఓటమికి పనిచేయాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షులు బిర్రు నెల్సన్‌కుమార్ పిలుపునిచ్చారు. మాలమహానాడు మండల అధ్యక్షులు కిషోర్ ఆధ్వర్యంలో బిజెపి అవలంభిస్తున్న ఎబిసిడి వర్గీకరణకు వ్యతిరేకంగా మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. మాలమహానాడు కార్యాల యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా బిర్రు నెల్సన్‌కుమార్ మాట్లాడుతూ వర్గీకరణ వల్ల మాలలకు అన్యాయం జరుగుతుందన్నారు. 2017లో వర్గీకరణ పేరుతో 72 వేల ఉద్యోగాలు మాదిగలకు ఇచ్చారని అన్నారు. తెలంగాణ ఎన్నికల దృష్ట్యా.. అన్యాయం జరిగిందంటూ మోడీ, మందకృష్ణ మాదిగ మొసలి కన్నీరు కారుస్తూ డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో తిరుపాల్, ఆనంద్, శ్రీనుబాబు, ఏసురత్నం, జయరాజ్, శేఖర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి, జనసేన ప్రభుత్వం కోసం కలిసి పనిచేద్దాం


ఆత్మీయ సమావేశంలో టిడిపి, జనసేన నేతలు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

తెలుగుదేశం, జనసేనల ప్రభుత్వం కోసం కలిసి పని చేద్దామని టిడిపి ఇన్‌ఛార్జి చదిపిరాళ్ళ భూపేష్‌రెడ్డి, జనసేన ప్రతి నిధి అల్లం సూర్యనారాయణ అన్నారు. స్థానిక టిడిపి కార్యాల యంలో అధిష్టానాల ఆదేశాల మేరకు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముందుగా భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసి జైలుకు తరలించినప్పుడు జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ వెంటనే స్పందించారన్నారు. ఈ సైకో పాలనలో నరకం అనుభవిస్తున్న ప్రజల బాధలు తెలుసుకుని ఈ ప్రభుత్వం నుండి విముక్తి కలిగించడం కోసం కలిసి పని చేస్తామని చెప్పారు. జనసేన నేత అల్లం సూర్య నారాయణ మాట్లాడుతూ జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి పని చేస్తామన్నారు. జనసేన టిడిపి కలిసి కార్యక్రమాలు చేపట్ట బోతున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, జనసేన నేతలు నాగార్జున, ఎర్రగుంట్ల జగదీష్, శ్రీనివాసులు, కిరణ్ రాయల్, వనం గురుకుమార్, సూర్య రాయల్, ధన్పాల్ రవి, పొన్న పురెడ్డి రామచంద్రారెడ్డి, సాయి, దువ్వూరు మురళి, అనిల్‌కుమార్, ఐఎల్ చిన్న, నవీన్ రాయల్, పొంతల బాబు, ఐజయ్య, టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

స్వచ్ఛ పంచాయతీలే లక్ష్యంగా కృషి చేయాలి

ప్రజాశక్తి - చాపాడు

స్వచ్ఛ పంచాయతీలే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపిపి టి.లక్షుమయ్య కోరారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని 22 పంచాయతీలకు ఇంటికి 2 రకాల చెత్త బుట్టల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచడం వల్ల చాలా రోగాలకు దూరంగా ఉండొచ్చునన్నారు. ప్రతి ఒక్కరూ పారిశుధ్య నిర్వహణకు సహకరించాలన్నారు. పొడి, తడి వ్యర్థాలు, ప్లాస్టిక్ వంటి పదార్థాలను వేర్వేరుగా బుట్టల్లో వేసి క్లాప్ మిత్ర కార్మికులకు ఇవ్వాలన్నారు. వ్యర్థ పదార్థాలను ఆరుబయట వేయడం ఇకమీదట కనిపించకూడదన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛ సంకల్పంతో మండల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు, ఈఓపీఆర్డీ రాధాకృష్ణ వేణి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక గండి రోడ్డులోని నాగమ్మనగర్‌లో ఉన్న మదర్ థెరిస్సా అనాథ వృద్ధాశ్రమంలో మంగళవారం అన్నదానం చేపట్టారు. చింతల మడుగుపల్లె గ్రామానికి చెందిన శింగారెడ్డి రెడ్డన్న వర్ధంతి సందర్భంగా తెలుగు ఉపాధ్యాయుడు ధర్మారెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి అన్నదానం చేశారు. వృద్ధులకు పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ధర్మారెడ్డి కుటుంబసభ్యులు సౌజన్య, చేతన్ సింహారెడ్డి, మౌనికారెడ్డి పాల్గొన్నారు.

రైతులను విస్మరించిన ప్రభుత్వం : 'వరద'

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

వర్షాలు పడక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా ముఖ్యమంత్రి వ్యవసాయ అధికారులు, కలెక్టర్లతో రైతు సమస్యలపై ఒక్క సమీక్ష కూడా నిర్వహించకపోవడం చాలా బాధాకరమని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. ప్రొద్దుటూరు, రాజుపాలెం మండలాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. ఆయనతోపాటు టిడిపి నేత కొండారెడ్డి, రైతులు పరిశీలించారు. ఈ సందర్భంగా వరద మాట్లాడుతూ ప్రొద్దుటూరు, రాజుపాలెం మండలాల్లో ఈ సంవత్సరం వర్షాలు పడక దాదాపు 30 వేల ఎకరాల భూమి బీడుగా మారిందన్నారు. కౌలు రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉందన్నారు. కార్యక్రమంలో అర్కటవేముల కృష్ణారెడ్డి, పర్లపాటి మహేశ్వర్‌రెడ్డి, ఘంటసాల వెంకటేశ్వర్లు, కొర్రపాడు రామచంద్రారెడ్డి, అయ్యావారిపల్లె శివరాంరెడ్డి, గోపిరెడ్డి భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

సిహెచ్‌సిలో ఆరోగ్య సేవలు కల్పించాలి

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు నియోజకవర్గ ప్రజలందరికీ ప్రభుత్వ వైద్య సేవలు అందాలంటే నియోజకవర్గ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఎక్స్‌రే, స్కానింగ్ వైద్య యంత్ర పరికరాలు ఏర్పాటు చేయాలని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఎవి రమణ కోరారు. రైతు సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం మైదుకూరు సామాజిక ఆరోగ్య కేంద్రం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3 లక్షల పైన జనాభా, 2.14 లక్షల ఓటర్లు కలిగి ఉన్నప్పటికీ అందుబాటులో వైద్యసేవలు లేవన్నారు. రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి రామాంజనేయులు, నాయకులు కత్తి నాగిరెడ్డి, పుష్పరాజ్, గోశెట్టి రాఘవ, అహ్మద్, గురుప్రసాద్, ఎంఆర్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మిద్దె వెంకటరమణ, నియోజకవర్గ నాయకులు నల్లోల్ల ఓబులేష్, రవి పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబుతోనే సాధ్యం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)


18వ వార్డులో పర్యటిస్తున్న మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి

రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబుతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి అన్నారు. స్థానిక పట్టణ పరిధిలోని 18వ వార్డులో భవిష్యత్ చంద్రబాబుతోనే సాధ్యమని ఆ వార్డు టిడిపి ఇన్‌చార్జి జిన్నా రోడ్డు బ్రదర్స్ మహమ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబుష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి ప్రజలను అభ్యర్థిస్తూ తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో 18వ వార్డు టిడిపి ఇన్‌ఛార్జి మాజీ కౌన్సిలర్ జిలాన్‌బాషా, మహమ్మద్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, టిడిపి పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంట సాల వెంకటేశ్వర్లు, ఖాదరబాద్ నాగమునిరెడ్డి, బాలుడు, వంగల నారా యణరెడ్డి, బోనం గురివిరెడ్డి, తలారి పుల్లయ్య, ఎరన్న, మోడం పల్లె నరసిం హులు, శ్రీరామమూర్తి, మార్తల వెంకట సుబ్బారెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రంలో అప్రజాస్వామిక పాలన

ప్రజాశక్తి - వేంపల్లె

బ్రిటిష్ పాలన తలదన్నేలా రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం రాక్షస పాలన కొనసాగిస్తోందని టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం టిడిపి నాయకుడు మల్లింగి పాపిరెడ్డి, ఆధ్వర్యంలో మండలంలోని అయ్యవారిపల్లి, పాములూరు గ్రామాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికీ తిరిగి టిడిపి మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, బండిరెడ్డి కృష్ణారెడ్డి, రామచెన్నారెడ్డి, రామసుబ్బారెడ్డి, పాములూరు చంటి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, నిమ్మకాయల దర్బార్, పోతిరెడ్డి శివ, పీరా సాహెబ్, వీరబద్ర, మడక శ్రీనివాసులు, జగన్నాథరెడ్డి, మహమ్మద్, వేమాకుమార్, కత్తులూరు మల్లి, జబిబుల్లా, ఈశ్వరయ్య, గొటూరు నాగభూషణం, ముత్తుకూరు లక్ష్మీనారాయణ, జయరామిరెడ్డి, ఆర్‌వి రమేష్ పాల్గొన్నారు.

బేషరతుగా విద్యా, వసతిదీవెన అమలు చేయాలి

జమ్మలమడుగు : రాష్ట్రంలో విద్యాదీవెన, వసతిదీవెన షరతుల్లేకుండా అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎ.వినయ్‌కుమార్ డిమాండ్ చేశారు. స్థానిక ఎన్‌జిఒ హోంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులను మరింత మోసం చేసేందుకు కొత్తగా చెబుతున్న మాట తల్లిదండ్రులు జాయింట్ అకౌంట్ ఉండాలనడం చాలా దారుణమన్నారు. ఇప్పటికే చాలామంది విద్యార్థులకు సరిగ్గా అమ్మఒడి వేయ కుండా షరతులు విధించారన్నారు. కార్యక్రమంలో ఇర్ఫాన్, రాజేష్, చిన్న పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఎన్నిక

బ్రహ్మంగారిమఠం : స్థానిక సుందరయ్య భవనంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నూతన మండల కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గండి సునీల్ మాట్లాడుతూ విద్యార్థులకు అండగా, వారు ఎదుర్కొనే సమస్యలపై ఎస్ఎఫ్ఐ పోరాడుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. అనంతరం మఠం మండల నూతన కమిటీని 11 మందితో ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా కలివేల రాజశేఖర్, ఎర్రంపల్లి అజయ్, ఉపాధ్యక్షులుగా రమేష్, సందీప్, సహాయ కార్యదర్శిగా సన్నీ, రాహుల్, మండల కమిటీ సభ్యులుగా నాయక్, కాశీ, భరత్, చిన్ను, జగదీష్‌ను ఎన్నుకున్నారు.